# కరోనా స్ట్రెయిన్‌తో భయం వద్దు

కొరుక్కుపేట: బ్రిటన్‌లో వెలుగుచూస్తున్న కొత్త రకం కరోనా స్ట్రెయిన్ పట్ల భయపడాల్సిన పని లేదని కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ తెలిపారు. ఈ మేరకు శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ 32వ స్నాతకోత్సవం సోమవారం వర్చువల్‌గా ఘనంగా జరిగింది. కేంద్ర మంత్రి హర్షవర్ధన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కరోనా యావత్ ప్రపంచాన్ని సర్వనాశనం చేసిందన్నారు. కోవిడ్–19 నుంచి కోలుకునే లోపే మరో కొత్త రకం కరోనా వైరస్ స్ట్రెయిన్ విషయంలోను కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని భయపడాల్సిన పనిలేదని ఆయన స్పష్టం చేశారు. మహమ్మారిపై భారత ప్రజల పోరాటం ప్రపంచానికే ఆదర్శమని మంత్రి వెల్లడించారు. కోవిడ్–19 వ్యాక్సిన్‌ను భారతీయులందరికీ ఉచితంగానే పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు అన్ని రాష్ట్రాల




**పాన్‌రాజ్‌కు పట్టాను అందజేస్తున్న చాన్స్‌లర్ వెంకటాచలం**

ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ కరోనా కట్టడిపై చర్చలు చేపడుతున్నట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇన్‌స్టిట్యూట్ చాన్స్‌లర్ వీఆర్ వెంకటాచలం, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ పి.వి.విజయరాఘవన్, ప్రొ వైస్ చాన్స్‌లర్ సెంగోట్టవన్ పాల్గొని 94 మంది విద్యార్థులకు బంగారు పతకాలు సహా 1266 మంది విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.